




పోస్టర్ ఆవిష్కరణ

మణికొండ: పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పోస్టర్‌ను నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ, కమిషనర్ టీ. కృష్ణమోహన్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. డీఈ నరేశ్‌కుమార్, ఏఈ శ్రీనివాస్, టీపీఎస్ మణిహారిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం, నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆరాంఘర్, జూపార్కు వంతెనను వెంటనే అందుబాటులోకి తేవాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

రాజేంద్రనగర్: ఆరాంఘర్ చౌరస్తా నుంచి జూపార్కు నిర్మిస్తున్న నూతన బ్రిడ్జిను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు ఎస్.రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ హాజరై మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రారంభించగా ఈ మధ్యే పనులు పూర్తయ్యాయని వంతెనను పరిశీలించకుండానే సీఎం రేవంత్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారన్నారు. కేవలం కాంట్రాక్టర్ బిల్లుల కోసమే బ్రిడ్జి ప్రారంభించినట్లుగా ఉందన్నారు. ఇంకా కొన్నిచోట్ల పనులు చేపట్టాల్సి ఉందని వాటిని కూడా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బచ్చలకూర స్వామి, కాలే రాజు, భాస్కర్, సీపీఎం నాయకులు మన్యం శ్రీకాంత్, రంగస్వామి, బలరాం, శివ, యాదగిరి, మహబూబ్ పాషా, సుధాకర్ రెడ్డి, నరసింహ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

అత్తాపూర్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని రాజేంద్రనగర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు ఎం.ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి.శరవణ్‌కుమార్ అన్నారు. గురునానక్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు క్యారం, చెస్ తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభకనబరిచారు. కార్యక్రమంలో కోశాధికారి ఎస్.ఆర్. రజనీకాంత్, రంగారెడ్డి జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఏ.యాదగిరి, ఉపాధ్యక్షుడు బి.భాస్కర్, క్రీడా సంస్కృతిక విభాగాల కార్యదర్శులు బోయ లక్ష్మణ్, మొహమ్మద్ వాజీద్, కరుణాకర్, రాజేంద్రప్రసాద్, మధుసూదన్ రావు, గురునానక్ పీఈటీ అమృతావాణి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీలో న్యూ ఇయర్ వేడుకలు

రాజేంద్రనగర్: తలసీమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టీఎస్‌సీఎస్) 2025 నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో సిబ్బందిని, రోగులను, వారి కుటుంబాలను ఒక చోట చేర్చారు. తలసేమియాతో బాధపడుతున్న వారి శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా పని చేసి అంకితభావంతో పని చేసే వైద్య, సహాయ సిబ్బందితో బంధాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రకాంత్ అగర్వాల్ అన్నారు. ఈ సందర్భంగా సంగీతం, నృత్య ప్రదర్శనలు కార్యక్రమాలు నిర్వహించారు.



నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి

బండ్లగూడ: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి సకాలంలో పూర్తి చే యాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి పేర్కొన్నారు. హైదర్షాకోట్ శాంతినగర్‌కాలనీలో సీసీ రోడ్డు పనులను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సక్రమంగా పనులు చేపట్టని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సందీప్‌ముదిరాజ్, శివ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయప్పపడి పూజ



అయ్యప్ప మహాపడిపూజలో స్వాములు

మణికొండ: గురు స్వామి గోపాల్‌సింగ్ ఆధ్వర్యంలో గొలిదొడ్డి గ్రామానికి చెందిన గురుస్వామి డి. ప్రభాకర్ మంగళవారం అయ్యప్ప స్వామి మహాపడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా గంగపుత్ర నర్సింగ్‌రావు భజన బృందం పాడిన భక్తి పాటలు అలరించాయి. సన్నిధానం స్వాములంతా కలిసి 18 మెట్ల మహాపడిని కాల్చారు. అనంతరం దారుగుపల్లి ప్రమీల, సత్యనారాయణ ఏర్పాటు చేసిన అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు. వట్టినాగులపల్లి మాజీ ఎంపీటీసీ జి.నగేశ్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ భగవాన్‌సింగ్, డి.సుధాకర్, డి. పరమేశ్వర్‌రావు, సన్నిధానం స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 15, పచ్చిమిర్చి 50, బెండ 45, కాకర 50, దొండ 50, దోస 40, ఆలు 40, చామ 50, కీర 40, బీర 60, వంకాయ 30.

అవార్డు ప్రదానం



రాజేంద్రనగర్: జర్మన్‌టెన్ హాస్పిటల్స్ డైరెక్టర్, చీఫ్ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ మీర్ జవాద్ జర్‌ఖాన్‌కు ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డు-2024 లభించింది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే లక్ష్మణ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. జర్మన్‌టెన్ ఆసుపత్రి బృందం హెల్త్‌కేర్ విశేష సేవలకు గాను అవార్డును అందజేశారు.

గృహిణి అదృశ్యం



అత్తాపూర్: గృహిణి అదృశ్యమైన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌మెట్ ప్రాంతానికి చెందిన షేక్ ముక్తార్, షేక్ మెహరున్నీసా (55) భార్యభర్తలు. ఈ నెల 30న మెహరున్నీసా ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువులు, స్నేహితుల వద్ద వాకాబు చేసిన ఆచూకీ లభించకపోవడంతో అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు న మోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్నిక



మైలార్‌దేవ్‌పల్లి: వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వీ102ఏ జిల్లా గవర్నర్‌గా రాజేంద్రనగర్ సర్కిల్ సాయిబాబానగర్‌కు చెందిన డాక్టర్ సరాబు అనంతం గుప్తా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇప్పటివరకు క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా ఉన్న షాద్‌నగర్‌కు చెందిన సూరిశెట్టి నర్సింహాగుప్తా పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో అనంతంను ఎన్నుకున్నారు. 2025 జనవరి 1 నుంచి ఏడాది పాటు గవర్నర్‌గా కొనసాగుతారు.

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ డైరెక్టర్

రాజేంద్రనగర్: గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమకమైన శివరాంపల్లికి చెందిన బండారి శంకర్ మంగళవారం రాత్రి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్‌ను కలిశారు. ఎమ్మెల్యేను సన్మానించి స్వీట్ తినిపించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లు ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాటుపడుతానని తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

M.V.O.P.No. 270 OF 2023

BETWEEN : THATI SRIKANTH, And others .. PETITIONERS

AND

ABDUL AZEEZ, And others...RESPONDENTS

To, R-3 MOHAMMED DASTAGEER ALI, S/o Mohd.Ismail Ali, Aged about 25 years, Occ Driver, R/o H.No.19-5-35/A/81, Asad Babar Kishan Baba Nagar, Rajendranagar, Ranga Reddy District. (Driver of Goods Carriage Vehicle bearing No. TS34TB3429)

NOTICE

The Petitioner herein had filed the above petition for compensation under Section 166 of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above OP and the matter is posted to 06.01.2025 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

Hence, this Notice.

[BY ORDER OF THE COURT]

Sd/- **G. RATHNAM REDDY,** Advocate, # 11-6-227, Pochamma Bagh, Beside GHMC Office, Saroornagar, Ranga Reddy District Cell No. 9912658614

అభివృద్ధి పనుల పరిశీలన

మైలార్‌దేవ్‌పల్లి: డివిజన్ పరిధిలోని మధుబన్‌కాలనీ కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ, నాలా పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ నర్సింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ భాను, సూపర్‌వైజర్ వినయ్, నాయకులు బుచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, ఉత్తం యాదగిరి, కిరణ్, భూపతిరెడ్డి, రామకృష్ణ, అదఖీ, నర్సింహ, చందునాయక్, స్థానికులు పాల్గొన్నారు.

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మల్లేశ్





మణికొండ: గుడిమల్కాపూర్ మార్కెట్‌కు పూర్తి స్థాయి పాలక కమిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామానికి చెందిన గండిపేట మండల మాజీ ఎంపీపీ తలారి మల్లేశ్‌ను నియమించింది. వైస్ చైర్మన్‌గా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్‌కు చెందిన కావలి చంద్రశేఖర్‌ను, మరో 16 మంది సభ్యులను నియమించింది. ఇందులో హైదర్‌షాకోట్ పీఏసీఎస్ చైర్మన్ రాందాస్ ముదిరాజ్, మార్కెటింగ్ శాఖ రీజినల్ డైరెక్టర్, హార్టికల్చర్ జాయింట్ డైరెక్టర్, జీహెచ్‌ఎంసీ మేయర్‌ను సభ్యులుగా చేర్చింది. ప్రస్తుత కమిటీ రెండేళ్లు మనుగడలో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

కమిటీ సభ్యులు..

గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ హైదరాబాద్ జిల్లాలో ఉండడం, దానికి పూలను రంగారెడ్డి జిల్లా నుంచి రైతులు తీసుకువస్తారు. దీంతో రెండు జిల్లాల పరిధి వారిని సభ్యులుగా చేర్చింది. సభ్యులుగా షేక్ మహమ్మద్ మునీర్ హమ్మెద్, కురువ పాండు, జే లక్ష్మారెడ్డి, బండారి శంకర్, బొక్క ప్రహ్లాద్ రెడ్డి, మహ్మద్ అబ్దుల్ వాసీం, ఏ. గణేశ్‌రెడ్డి, కే మధుసూదన్‌రెడ్డి, జీ. ఓం ప్రకాశ్‌రెడ్డి, ముంగి రఘుపాల్‌రెడ్డి, కే జగన్నాథ్‌రెడ్డి, ఆర్. వెంకట్ రెడ్డిను ఎంపిక చేసింది. వీరిలో కొందరు ఎంఐఎం పార్టీకి చెందిన వారు ఉండగా మిగతా వారు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఎయిర్‌పోర్టులో మెగా కంటి వైద్యశిబిరానికి స్పందన



శంషాబాద్: రోటరీ క్లబ్, మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం నిర్వహించిన ఉచిత మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్యులు క్యాబ్ డ్రైవర్లు, తోటమాలి పనిచేసే కార్మికులు, ఇతర సిబ్బందికి కంటి పరీక్షలు చేశారు. అలాగే అవసరమున్నవారికి తక్కువ ధరకే కళ్లద్దాలు అందించారు.